విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 5 అక్టోబర్ 2025

# అనంతలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అట్టహాసంగా ప్రారంభం

- ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారు
- దసరా కానుకతో ఆటో డ్రైవర్లకు కళ్లలో ఆనందం కనిపిస్తోంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి భారీ ఆటోల ప్రదర్శన
- ఖాకీ దుస్తులు వేసుకుని ఆటో నడిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- జిల్లాలో 9275మందికి రూ.13.91 కోట్ల లబ్ధి.. ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిందే చేస్తారు.. చేసేదే చెబుతారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం దసరా కానుకగా ఇవాళ 2లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతపురం నగరంలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం అట్టహాసంగా ప్రారంభమైంది. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటి అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి భారీ ఆటో ప్రదర్శన నిర్వహించారు. వందలాదిమంది ఆటో డ్రైవర్లు అర్బన్ టిడిపి కార్యాలయం వద్దకు ఆటలతో సహా వచ్చారు. అనంతరం టిడిపి నాయకులు, ఆటో డ్రైవర్లతో కలిసి ఈ ప్రదర్శన సాగింది. రవాణాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా ఖాకీ దుస్తులు ధరించి ఆటో నడుపుతూ అందర్నీ ఆకర్షించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న సభా వేదిక వరకు ఈ ప్రదర్శన సాగింది. మార్గమధ్యలో అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లాకు సంబంధించిన మెగా చెక్కును ఆటో డ్రైవర్లకు అందజేశారు. మొత్తం 9275 మంది ఆటో రిక్షా, మాక్సీక్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్ కుటుంబాలకు రూ.13.91 కోట్ల సాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం 11లక్షల కోట్ల రూపాయల అప్పులు పెట్టిపోతే.. ముఖ్యమంత్రి చంద్రబాబు కేవలం 15 నెలల్లోనే ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారన్నారు. ఆర్థికంగా భారమైనప్పటికీ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. అనంతపురం నగరంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతంగా జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం నగరం నుంచే ప్రకటించడం సంతోషకరమన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ కు 15,000 రూపాయల చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. మొత్తం రాష్ట్రంలో 2లక్షల 90 వేల మందికి ఈ పథకం వర్తిస్తుందన్నారు. జిల్లాలో 9275 మందికి, అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 1137 మంది డ్రైవర్లకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతోందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 436 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పారు. ఈ పథకాన్ని ప్రతియేటా అమలు చేయడం వలన రవాణా రంగం వృద్ధి సాధ్యమవుతుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం కొంత మందికి మాత్రమే 10వేలు సాయం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాఠశాల ప్రారంభ సమయంలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారన్నారు. మొత్తం 67 లక్షల మందికి పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కూడా కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ కృషి వలన రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయన్నారు. సంవత్సరకాలంలో అనేక పరిశ్రమలు వచ్చాయన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజల సొమ్ము ఆదాముతోందన్నారు. రానున్న నాలుగేళ్లలో అనంతపురం జిల్లాకే రెండు లక్షల కోట్ల రూపాయల వరకు పెట్టుబడులు వస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించినందుకు ఆయన అర్బన్ నియోజకవర్గ ఆటో డ్రైవర్ల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, రవాణా శాఖ అధికారి సురేష్ నాయుడు, అడిషనల్ కమిషనర్ పావని, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోణంకి గంగారం, టిడిపి నాయకులు సింగవరం రవి, సుధాకర్ నాయుడు, కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పోతుల నరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, బొమ్మినేని శివ, కడియాల కొండన్న, పరమేశ్వర్, బెస్త పవన్ కుమార్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి జిల్లా ప్రతినిధి సరిపూటి రమణ, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రం నాగభూషణం, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, టిఎన్టియుసి నగర అధ్యక్షుడు పూల బాషా, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, టిడిపి నగర కార్యదర్శి గోళ్ళ సుధాకర్ నాయుడు, కాశీ విశ్వేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్ రాయల్ మధు, మాజీ కార్పొరేటర్లు రాజారావు, సరళ, పావురాల శేఖర్, టిడిపి మహిళ నాయకురాలు వడ్డే భవాని, లక్ష్మీనాయుడమ్మ, చరిత, రమాదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణస్వామి యాదవ్, జోగి రాజేంద్ర, ఇస్మాయిల్, నెట్టెం బాలకృష్ణ, భక్తవత్సలం నాయుడు, కృష్ణం రఘు, కమ్మూరు నాగరాజు, బోయ శ్రీనివాసులు, దాడి మల్లికార్జున, సికిందర్, దాడి శ్రీనివాసులు, ఈడిగ నాగభూషణం, బోయ నాగరాజు, సిరిశాల భాస్కర్, బళ్లారి గోపాల్, రామకృష్ణ నాయుడు, జయరాం నాయక్ ఆటో డ్రైవర్లు, వారి కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు



అనంతపురం, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
ముగ్గురు నిందితులు మంచి స్నేహితులు. పేకాట, తాగుడు, తదితర దుర్వసనాలకు బానిసలు అయి బాగా అప్పులు చేశారు. ఈ అప్పులు తీర్చడానికి మరియు వ్యసనాల కొనసాగింపు కోసం ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని భావించారు. దేవాలయాలు మరియు ఊళ్లకు దూరంగా ఉన్న ఇళ్లలో దొంగతనాలు చేసి తద్వారా డబ్బులు సులువుగా సంపాదించాలని వ్యూహరచన చేసుకున్నారు.

ఈ ముఠా పాల్పడిన చోరీల వివరాలు :

(1) శెట్టూరు మండలం పర్లచేడు తాటి మారెమ్మ దేవాలయం (2) శెట్టూరు మండలము చింతర్లపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానము (3) కుందుర్పి మండలం, బెస్తరపల్లి గ్రామము నందు సవారమ్మ దేవస్థానము (4) కుందుర్పి మండలం, యర్రగుంట గ్రామము మారెమ్మ దేవాలయం, (5) కంబదూరు మండలము కొత్తమిద్దెల పెద్దమ్మ దేవాలయం, (6) రాంపురం మారెమ్మ దేవస్థానము (7) కొత్తూరు గ్రామము నరసింహ స్వామి దేవస్థానము, (8) అండేపల్లి గ్రామము వేంకటేశ్వర స్వామి దేవస్థానము (9) వై సి పల్లి గ్రామము గౌడ చంద్రమ్మ దేవస్థానము, (10) వై సి పల్లి%ఱ% గ్రామము, కోగరబండ తిమ్మప్ప స్వామి దేవాలయం, (11) కళ్యాణదుర్గం మండలము కదరంపల్లి పోలేరమ్మ దేవస్థానము, (12) కళ్యాణదుర్గం మండలము గోళ్ళ గ్రామము మరెమ్మ దేవస్థానము, (13) కళ్యాణదుర్గం మండలము, బోరంపల్లి గ్రామము సుంకులమ్మ దేవాలయము, (14) కళ్యాణదుర్గం మండలము, బోరంపల్లి గ్రామము నందు మారెమ్మ దేవస్థానము, (15) కళ్యాణదుర్గం టౌన్ అక్కమాంబ దేవస్థానము, (16) బెళుగుప్ప మండలము, యలగలవంక గ్రామము గౌరసంద్ర మారెమ్మ దేవస్థానము, (17) బెళుగుప్ప మండలము, గంగవరము గ్రామము మారెమ్మ దేవస్థానము,, (18) బెళుగుప్ప మండలము గంగవరము–విరుపాపల్లి గ్రామాల మధ్యలో ఉన్న సుంకులమ్మ దేవాలయాలలో తాళాలు పగులకొట్టి బంగారు, వెండి, ఇత్తడి, రాగి ఆభరణాలు చోరీ చేశారు. అదేవిధంగా ... (1)కళ్యాణదుర్గం టౌన్ పార్వతి నగర్ , (2)కళ్యాణదుర్గ%శీ% మండలము దాసంపల్లి గ్రామంలో రెండు ఇళ్ళలో చోరీ చేసి బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఇలా దొంగలించిన బంగారు, వెండి, ఇత్తడి, రాగి ఆభరణాలను, వస్తువులను ను విక్రయించి వచ్చిన సొమ్మును జల్సాలకు వాడుకోవాలని పథకం వేశారు. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబుకు పక్కా ఈ సమాచారం అందడంతో కళ్యాణదుర్గం రూరల్ మరియు రూరల్ యు.పి.ఎస్ సి.ఐ లు నీలకంఠేశ్వర, వంశీకృష్ణల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఈరోజు ఉదయం కుర్లపల్లి క్రాస్ వద్ద ఈ ముగ్గుర్ని అరెస్టు చేశారు.

## ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆనంద్ , ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
"ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ప్రారంభం సందర్భంగా, నియోజకవర్గ స్థాయి కార్యక్రమం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మ కట్ట నుంచి ఆటో ర్యాలీని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ , ఎడి సిసి చైర్మన్ కేశవ రెడ్డి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసరావు నాయుడు కలిసి స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి ఆటోలో ప్రయాణిస్తూ, డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక, కూటమి ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకం గురించి వారి అభిప్రాయాన్ని కూడా తెలుసుకున్నారు. అనంతరం విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్న "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమాన్ని వీక్షించారు.
ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ
"కూటమి ప్రభుత్వం సంక్షేమ దిశగా పెద్దఎత్తున పథకాలు అమలు చేస్తోంది. వాటిలో భాగంగా 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని కూడా ప్రారంభించింది. ఆటో, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు ఆర్థికంగా అండగా నిలబడేందుకు అర్హులైన వారికి రూ.15,000 చొప్పున అందజేయడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా 1,643 మందికి మొత్తం రూ.2,47,25,000 లు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యాయి. ఇచ్చిన హామీ మేరకు డబ్బు నేరుగా జమ కావడంతో ఆటో డ్రైవర్ల కుటుంబాలలో ఆనందానికి అవధులు లేవు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడమే కాకుండా, ఇప్పుడు ఈ కొత్త పథకాన్ని కూడా పటిష్టంగా అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.10,000 మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం అదనంగా 50% పెంచి రూ.15,000 అందిస్తోంది. అంతేకాక, వైసీపీ ప్రభుత్వం విధించిన రూ.20,000 గ్రీన్ టాక్స్‌ను తగ్గించి రూ.3,000 మాత్రమే వసూలు చేస్తూ డ్రైవర్లకు పెద్దఎత్తున ఉపశమనం కల్పించింది." అని పేర్కొన్నారు.
ఫిర్యాదుల కోసం:మన మిత్ర వాట్సాప్ ప్రత్యేక వ్యవస్థ 9552300009
అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే, వాట్సాప్ ద్వారా ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చారు. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి అధికారులు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జనగణనలో సమగ్ర కులగణన తక్షణమే చేపట్టాలి




అనంతపురము, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్ నందు సి.పి.ఐ. ఆధ్వర్యంలో, జనగణనలో సమగ్ర కులగణన తక్షణమే చేపట్టాలని, బి.సి., యస్.సి. %ు% యస్.టి. కులాల జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని కోరుతూ నిర్వహించిన సదస్సులో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ ప్రభుత్వాలు కులగణన చేపట్టడం లేదని, జనగణనలో సమగ్ర కులగణన చేస్తే వివిధ కులాల జనాభా సంఖ్య తెలియడం వలన వివిధ వర్గాలు ఏమేరకు సంక్షేమం, రిజర్వేషన్ల ఫలాలు పొందుతున్నారో తెలుస్తుందని, కావున రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని కులాలు సమైక్యంగా ఉండి, సమగ్ర కుల గణన చేసిన తరువాతనే ఆ కులాల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కల్పించి రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, గత వై.యస్.ర్.సి.పి. ప్రభుత్వంలో స్థానిక సంస్థలలో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంత నగర పాలక సంస్థ మేయర్ గారు, బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె.శంకరరావు గారు, సి.పి.ఐ. జాతీయ కార్యదర్శి శ్రీ రామ కృష్ణ గారు మరియు జిల్లా నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బి.సి. వివిధ కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున బి.సి., యస్.సి. %ు% యస్.టి. కులాల ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా మలేరియా అధికారి డి ఓబులు గారి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల సబ్ యూనిట్ ఆఫీసర్ల నెలవారి సమీక్ష సమావేశం




అనంతపురం, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
జిల్లా మలేరియా అధికారి డి ఓబులు గారి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల సబ్ యూనిట్ ఆఫీసర్ల నెలవారి సమీక్ష సమావేశం జరిగింది ఈ సమీక్ష సమావేశంలో ఓబులు మాట్లాడుతూ ప్రతి సబ్ యూనిట్ పరిధిలోని మండలాలలో ఉన్న ప్రైవేటు ల్యాబ్లు మరియు ప్రైవేట్ హాస్పిటల్లో డెంగ్యూ మలేరియా టెస్ట్ చేస్తున్నది లేనిది మలేరియా సబ్ యూనిట్ అధికారులు వాటిని సందర్శించి ఏ టైప్ ఆఫ్ టెస్ట్ చేస్తున్నది కనుగొని వారు ఐ డి ఎస్ పి మరియు ఐహెచ్ఐపి యాప్ లో అప్లోడ్ చేస్తున్నది లేనిది తప్పనిసరిగా కనుగొనవలెనని సమావేశంలో కోరారు ప్రతి సబ్ యూనిట్ పరిధిలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన డెంగ్యూ నిర్ధారణ కోసం ఎలీషా పాజిటివ్ కేసెస్ వచ్చినప్పుడు ఆ కేసుకు యాంటీ మస్కిటో ఆక్టివిటీస్ తప్పకుండా చేయాలన్నారు ప్రతి సచివాలయంలోని ఏఎన్ఎం లుమరియు వైద్యా ఆరోగ్యశాఖ సిబ్బంది గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించి ఫీవర్ కేసులు నమోదు చేసేటప్పుడు ఎస్ ఫామ్ లోనే తప్పకుండా అప్లోడ్ చేయించాలన్నారు పత్రికలలో అడ్వాన్స్ న్యూస్ వచ్చినప్పుడు వెంటనే వాటికి స్పందించాలని ఓబులు చెప్పారు అలాగే ప్రతి సభ్యులకు ఉన్న మండలాలలో సబ్ యూనిట్ అధికారులు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇతర డిపార్ట్మెంట్లైన పంచాయతీరాజ్ అంగన్వాడి రెవెన్యూ ఇతరత డిపార్ట్మెంట్లను సమన్వయపరచుకొని ఎన్ వి బి సి డి పి కార్యక్రమాలను ఎంపీడీవో ఆధ్వర్యంలో మండల స్థాయిలో అమలుపరచాలన్నారు ఉమ్మడి అనంతపురం జిల్లాలో తరచూ వర్షాలు కురుస్తున్నందున వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల గ్రామాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేస్తూ డిసెంబర్ నెల వరకు గ్రామంలో జ్వరం కేసులు వెంటనే గుర్తించి సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు మరియు జిల్లా అధికారులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు ప్రతి సబ్ యూనిట్ పరిధిలో డెత్ కేసు గురించి పూర్తి హిస్టరీ వివరాలు కనుకొని వెంటనే విజేందర్ రిపోర్టు కావలసిన సమాచారము సత్వరమే జిల్లా మలేరియా కార్యాలయమునకు తప్పకుండా పంపాలన్నారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు దోమకాటు బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు వారి వారి సబ్ యూనిట్ పరిధిలో వెనువెంటనే తీసుకోవాలన్నారు ప్రతి సబ్ యూనిట్ పరిధిలో ఉన్న సంక్షేమ ప్రభుత్వ హాస్టలను విజిట్ చేసి అక్కడ వారిని అప్రమత్తం చేయాలన్నారు ప్రతి సబ్ యూనిట్ పరిధిలో గ్రామాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది పర్యటించేటప్పుడు ఐదు కంటే ఎక్కువ ఫీవర్ కేసెస్ వస్తే వెంటనే ఆ గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు సత్వర వైద్య సేవలు అందజేయాలన్నారు ప్రతి సబ్ యూనిట్ పరిధిలో ఫ్రైడే డ్రైడే మరియు వెక్టార్ హైజెనిక్ యాప్ తప్పకుండా బాగా జరిగే లాగున నూటికి నూరు శాతం అమలు జరపాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లాల మలేరియా సబ్ యూనిట్ అధికారులు కే గిరిధర్ రెడ్డి బి రమేష్ బత్తుల కోదండరామిరెడ్డి కె అబ్దుల్ మునాఫ్ కే మద్దయ్య ఎస్ ప్రభాకర్ సి శ్రీనివాసులు జి రామకృష్ణయ్య ఎస్ తిరుపాలయ్య సి నాగేంద్ర ప్రసాద్ వి జయరాం నాయక్ శివన్న డి రామాంజనేయులు దేవల నాయక్ డి గోపి నాయక్ మరియు లక్ష్మీ నాయకు హెల్త్ సూపర్వైజర్లు సయ్యద్ నూర్ భాషా టీ శ్రీధర్ మూర్తి ఎస్ లోకేశ్వర్ రెడ్డి రమేష్ బి శశిధర్ గుప్తా మహబూబ్ బాషా కేఆర్ గంగాధర్ తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబ సంక్షేమానికి కట్టుబడి ఉంది - హరీష్ బాబు




ధర్మవరం, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
ధర్మవరం మార్కెట్ యార్డ్ ఆవరణలో ఘనంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో గత 15 నెలల కాలంలో ప్రతి బిడ్డకు, ప్రతి కులానికి, ప్రతి మతానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఇవి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో విజయవంతంగా అమలు అవుతున్నాయని వివరించారు. అలాగే, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఆటో కార్మికుల కోసం ప్రారంభమైన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఆటో, క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు వార్షికంగా రూ. 15,000 ఆర్థిక సాయం అందించబడుతుందని తెలిపారు. తాజా ప్రకారం, రాష్ట్రంలోని 2,90,234 మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా రూ. 436 కోట్లు జమ చేయబడ్డాయి. ఆటో డ్రైవర్ల పాత్ర సమాజంలో అత్యంత కీలకమని, వారి కుటుంబ భద్రత మరియు వాహనాల సంరక్షణలో ఈ పథకం నిజమైన తోడ్పాటుగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. అదనంగా, ఆటో యూనియన్ నేతల సూచనల ప్రకారం, ఈ నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లలో 80% మందికి డ్రైవింగ్ లైసెన్స్ లేని పరిస్థితి ఉందని, రవాణా శాఖ అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. వారు, త్వరలో ధర్మవరం నియోజకవర్గంలో ఒక మెగా లైసెన్స్ క్యాంప్ ఏర్పాటు చేసి, ఇక్కడ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి లైసెన్స్ అందించేలా చూడమని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ద్వారా ఆటో డ్రైవర్లకి ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, వారి వృత్తి భద్రత, సామాజిక గుర్తింపు, ప్రభుత్వం పట్ల విశ్వాసం పెంపొందించడం వంటి లక్ష్యాలు కూడా సాధ్యమవుతాయి అన్నారు. ఈ ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్, మండలాల అధ్యక్షులు, రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఆర్ ఈ జీ ఎస్ నిధులతో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం



యాడికి, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
యాడికి మండలము కోనుప్పలపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీవో శశికళ, ఏపిడి పుల్లారెడ్డి, సర్పంచ్ మార్కే రామలక్ష్మి, టిడిపి నాయకుడు మార్కే రామాంజనేయులు శనివారం గ్రామంలో అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మ్యాజిక్ డ్రైన్ వ్యవస్థ మురుగు, దుర్వాసన, దోమల వృద్ధిని నియంత్రించడానికి సహాయపడుతుందని, గృహాల నుంచి వచ్చే వ్యర్థ నీరు మ్యాజిక్ డ్రైన్‌లోకి రాగానే ఎక్కడికక్కడ ఇంకిపోతుంది. ఈ వ్యవస్థ వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని, గ్రామంలో ఉన్న వాగులు, చెరువులు కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉంటాయని, వీధుల్లో దుర్గంధ సమస్య ఉండదన్నారు. మ్యాజిక్ డ్రైన్ వలన సీజనల్ వ్యాధులు విష జ్వరాలు ప్రబలకుండా ఉంటాయన్నారు. ఈ మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం 100 మీటర్ల పొడవును రూ 74,979 రూపాయల ఖర్చుతో నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిడి అసిస్టెంట్ నరేంద్ర, ఈసీ ఈశ్వర్ రెడ్డి, ఏపీఓ చిన్న మద్దిలేటి, కార్యదర్శి అరుణ్ టి ఏ బాబా ఫక్రుద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ గాంధీ పాల్గొన్నారు.

## ఘనంగా గ్యార్మీ పండుగ వేడుకలు



యాడికి, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కాలనీ నందు (15 వ వార్డు ) గ్యార్మీ పండుగ సందర్భంగా దస్తగిరి స్వామి గంధం వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు టిడిపి బీసీ సెల్ కన్వీనర్ తిరంపురం నీలకంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలకంత మాట్లాడుతూ ఈ గ్యార్మీ పండుగ వేడుకలను కుల మతాల భేదాలు లేకుండా సోదర భావంతో అందరూ కలిసి జరుపుకుంటారని తెలిపారు. భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ప్రార్థనలు చేశారు. అనంతరం అందరికీ కమిటీ వారి ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రహంతుల్లా, ఉపేంద్ర, వడ్డే రమణ, బేల్దారి కాజా, బేల్దారి రాజు, భాష, షామీర్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
యాడికి మండలం తిరునాంపల్లి గ్రామములోని కోన వారి వివాహ కార్యక్రమనికి మరియు కొత్త పల్లి గ్రామంలో గుత్తా వారి ( శ్రావణ్ వెడ్స్ పరిమిల ) వివాహ కార్యక్రమానికి వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బొంబాయి రమేష్ నాయుడు, యాడికి ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, చిట్టెంరెడ్డి బాల్ రెడ్డి, కొండారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, రామాంజులరెడ్డి, శీనా తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గుర్తింపు ప్రణాళిక ప్రక్రియ పై అవగాహన




కూడేరు, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం, తిమ్మాపురం, గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గుర్తింపు ప్రణాళిక ప్రక్రియ లో భాగంగా రాబోయే ఆర్థిక సంవత్సరం 2026-27 లో ఉపాధి పనులు చేపట్టడం కొరకు "పనుల గుర్తింపు - ప్రణాళిక ప్రక్రియ" శనివారం రోజు ఆయా గ్రామపంచాయతీలలో గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఏపీఓ పోలేరయ్య, ఈసీ రాజేష్ కుమార్, సంబంధిత గ్రామపంచాయతీల సాంకేతిక సహాయకులు, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసిన నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ





శింగనమల, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో నూతన కలెక్టర్ ఓ ఆనంద్ కలిసి పూల బొకేలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఉన్న వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐటిడిపి ఛాంపియన్ మునీంద్ర, సోమనపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక భారాన్ని తగ్గించే సూపర్ జీఎస్టీ కి స్వాగతం, కన్వీనర్ శ్రీనివాసులు



ఆత్మకూరు, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రం నందు శనివారం రోజున సూపర్ జీఎస్టీ అమలులో భాగంగా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించి ప్రజలకు సంతోషాన్ని నింపినందుకు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో మండల అధికారులు కూటమి పార్టీల నాయకులు హాజరై రైతాంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్ డి ఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడానికి మండల కేంద్రంలో బ్యానర్ లను ప్రదర్శించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ బోయగంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మాజీ కన్వీనర్ సూర్యనారాయణ, పి.యాలేరు, సొసైటీ చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి, శశాంక్ చౌదరి, వడ్డే నాగేంద్ర, అంకే ఆనంద్, మంగళ ఆనంద్,అక్కులన్న, మూడింద్ల ఆదెప్ప,చికెన్ వల్లి, సుధాకర్, మండల తహసిల్దార్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, హౌసింగ్, విద్యాశాఖ, వెలుగు, మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు హాజరై రైతుల ట్రాక్టర్లతో మండల ప్రజలతో కలసి ప్రధాన వీధులలొ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్ ఏర్పాటు



రాయదుర్గం, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
అన్యాయానికి గురైన కార్యకర్తలకు అండగా నిలవడం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వైస్ జగన్మోహన్ రెడ్డి గారు డిజిటల్ బుక్ ఏర్పాటు చేశారని మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎస్ ఈరలక్కప్ప గారు పేర్కొన్నారు. శనివారం అమరాపురం పట్టణంలోని వైయస్సార్ సర్కిల్లో ఈరలక్కప్ప గారి ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప గారు మాట్లాడుతూ పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తలకు అండగా నిలవడానికి ఈ డిజిటల్ బుక్ ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఇది కేవలం అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు బనాయించే వారికి హెచ్చరికగా చట్టబద్ధంగా నడుచుకోవడం కోసం పనిచేసే విధంగా ఉండడం కోసమే ఈ డిజిటల్ బుక్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తద్వారా కార్యకర్తల సంరక్షణ కోసమే ఇది ఏర్పాటు చేయడమే తప్ప ఎలాంటి కక్ష సాధింపు కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు, మడకశిర తాలూకా ఎస్సి సెల్ అధ్యక్షులు ఉప్పరపల్లి శివన్న, మడకశిర బూత్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, అమరాపురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిలోక్నాథ్, ఎంపీపీ ఈరన్న, మేజర్ పంచాయతీ సర్పంచ్ వాగేష్, బసవనపల్లి సర్పంచ్ నరసింహామూర్తి తదితర పంచాయతీల నుండి వచ్చిన ఎంపీటీసీలు,సర్పంచులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక భారాన్ని తగ్గించే సూపర్ జీఎస్టీ కి స్వాగతం ఎమ్మెల్యే పరిటాల సునీత మ్మ



కూడేరు, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల కేంద్రం నందు శనివారం రోజున సూపర్ జీఎస్టీ అమలులో భాగంగా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించి ప్రజలకు సంతోషాన్ని నింపినందుకు వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో మండల అధికారులు కూటమి పార్టీల నాయకులు హాజరై రైతాంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్ డి ఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడానికి మండల కేంద్రంలో బ్యానర్ లను ప్రదర్శించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ బోయగంతి శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మాజీ కన్వీనర్ సూర్యనారాయణ, పి.యాలేరు, సొసైటీ చైర్మన్ కృష్ణమోహన్ చౌదరి, శశాంక్ చౌదరి, వడ్డే నాగేంద్ర, అంకే ఆనంద్, మంగళ ఆనంద్,అక్కులన్న, మూడింద్ల ఆదెప్ప,చికెన్ వల్లి, సుధాకర్, మండల తహసిల్దార్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, హౌసింగ్, విద్యాశాఖ, వెలుగు, మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు హాజరై రైతుల ట్రాక్టర్లతో మండల ప్రజలతో కలసి ప్రధాన వీధులలొ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## 14వ వారం పూర్తి చేసుకున్న అన్నదాన కార్యక్రమం



శింగనమల, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
శింగనమల క్లాస్ లో శ్రీ ఋషి శృంగ మహా-మునిని శ్రీ రంగరాయల వారి 14శనివారం అన్నదాన కార్యక్రమం ఈ సందర్భంగా జే రాంచరణ్ యాదవ్ మాట్లాడుతూ శింగనమల గ్రామవాసి గుర్రప్ప రమేష్ వాల్మీకి సందర్భంగా శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు రమేష్ భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి వారి భక్తుడు ఎంఈఓ ఆఫీస్ సన్నిధిలో రమేష్ రామ్ చరణ్ యాదవ్ శాలువా కప్పి సన్మానించారు అలానే స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు మరియు చక్రాయిపేట గ్రామానికి చెందిన మంగళ ఆదినారాయణ 50 కేజీల ధాన్యం అందజేసినందుకు సింగనమల ఎంపీడీవో శాలువా కప్పి సన్మానించారు అలానే అన్న ప్రసాద కార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్వామివారి కి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నవారు

స్వామి వారి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమానికి ఇచ్చినట్లు తెలిపారు అలానే వారికి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు
శ్రీ ఋషి శృంగ మహాముని శ్రీ రంగరాయల స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నవారు
సింగనమల శివపురం పెద్ద వెంకటప్ప, గుప్తా ఆదినారాయణ ,రుషిమయ్య, వీరన్న పూజా నారాయణస్వామి, గంపయ్య, శేషు, ఎర్రప్ప, పెద్దమట్ల ఉంది చక్రాయిపేట శివపురం సలకం చెరువు బండమీద పల్లి చిన్న చిన్న జలాలపురం శోధన పల్లి, మండల. గ్రామ భక్తాదులు ప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు

## సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం



యాడికి, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతోనే కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా 15 వేల రూపాయలు ఆర్థిక సాయం ఆటో డ్రైవర్ల ఖాతాలో జమ చేయడం జరిగిందని గత ప్రభుత్వం గ్రీన్ టాక్స్ పేరుతో ఆటో డ్రైవర్ల నడ్డి విరిస్తే కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకుందని తెలిపారు. సమర్థవంతమైన నాయకత్వం ప్రణాళికాబద్ధమైన పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుందని, సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఎన్నికలలో ఇవ్వని హామీ ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకాన్ని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టారని తెలిపారు. అనంతరం ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ఇబ్బంది పడటాన్ని గమనించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు, తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దడియాల ఆది, కోడూరు నీలకంఠారెడ్డి, నరసింహ చౌదరి,నంద్యాల రంగస్వామి, రహంతుల్లా, మేస్త్రి చంద్ర, పూల తోట శీనా, తాంద్ర విక్రమ్, బొట్టు శేఖర్, పామిశెట్టి గోపి, సెల్ పాయింట్ చాంద్ బాషా, వాల్మీకి పాండు, వాల్మీకి రవి, ఫైబర్ చందు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

## శ్రీ గుండు నాగప్ప స్వామి దేవస్థానానికి 50 వేల విరాళాన్ని అందజేసిన చోళ సముద్రం మాజీ సర్పంచ్





కూడేరు, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కొర్రకోడు చోళ సముద్రం గ్రామాల మధ్య వెలసిన శ్రీ గుండు నాగప్ప స్వామి (నాగదేవతకు) దేవస్థానానికి చోళ సముద్రం మాజీ సర్పంచ్ శుద్ధుల బాలగంగాధర్ 50,000 వేల రూపాయల విరాళాన్ని దేవస్థానానికి అందజేశారు. అలాగే చోళ సముద్రం గ్రామానికి చెందిన వెంకటేశులు 40116 రూపాయలను , అదేవిధంగా కొరకోడు గ్రామానికి చెందిన కమ్మర ఉపేంద్ర తండ్రి నారాయణస్వామి 10116 రూపాయల విరాళాన్ని దేవస్థానం అభివృద్ధి కోసం ఆలయ కమిటీ మెంబర్లకు అందజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షులు కొనుకొండ్ల రాజేష్



కూడేరు, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర దేవస్థానం నందు శనివారం రోజున రోజా హరికేష్ ల వివాహం వైభవంగా జరిగింది. ఈ వివాహానికి బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి మండల బిజెపి నాయకులు తదితరులు హాజరయ్యారు.

## లక్ష్మి, రాజు ల పెళ్లి వివాహానికి హాజరైన పయ్యావుల శ్రీనివాసులు



కూడేరు, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కరుట్లపల్లి శ్రీ రామాలయం నందు శనివారం రోజున చోళ సముద్రం మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ కూతురు లక్ష్మి వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, తెదేపా జిల్లా నాయకులు గుండారపు శ్రీధర్ చౌదరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో ఉరవకొండ తెదేప సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు వెంట మండల కన్వీనర్ మురళి, చోళసముద్రం గ్రామ సర్పంచ్ భర్త రాజప్ప, పుట్టా నరేష్, గూండా శివయ్య, తిరుపతయ్య, చంద్రబాబు నాయుడు, డీలర్ నాగభూషణ, వన్నూరప్ప , తదితరులు ఆయన వెంటే ఉన్నారు.

## మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ కూతురు లక్ష్మీ వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి



కూడేరు, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని కరుట్లపల్లి శ్రీ రామాలయం నందు శనివారం రోజున చోళ సముద్రం మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ కూతురు లక్ష్మి వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, తెదేపా జిల్లా నాయకులు గుండారపు శ్రీధర్ చౌదరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో ఉరవకొండ తెదేప సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు వెంట మండల కన్వీనర్ మురళి, చోళసముద్రం గ్రామ సర్పంచ్ భర్త రాజప్ప, పుట్టా నరేష్, గూండా శివయ్య, తిరుపతయ్య, చంద్రబాబు నాయుడు, డీలర్ నాగభూషణ, వన్నూరప్ప , తదితరులు ఆయన వెంటే ఉన్నారు.

## వైసీపీ కార్యకర్తను పరామర్శించిన అలూరు సాంబశివారెడ్డి



శింగనమల, అక్టోబర్ 4 (అనంత ప్రభ)
శింగనమల మండలం చిన్నమట్లగోంది గ్రామానికి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త సంజీవులు అనారోగ్యంతో ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబ శివారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి శనివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## నేడు క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్



యాడికి, అక్టోబర్ 4 (అనంత ప్రభ)

దసరా పండుగ సందర్భంగా యాడికి యువత ఆధ్వర్యంలో యాడికి మండల కేంద్రంలోని వేములపాడు రోడ్డు మార్కెట్ యార్డ్ గ్రౌండ్ నందు జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఉత్తేజ భరితంగా రసవత్తరంగా జరుగుతున్నాయని కమిటీ వారు తెలిపారు. నేడు సెమీఫైనల్స్ మరియు ఫైనల్ మ్యాచ్లు జరగనున్నాయని, శనివారం చాలా ఉత్కంఠ భరితంగా జరిగిన క్రికెట్ మ్యాచ్ లలో పెద్దపప్పూరు జట్టుపై పెద్దవడుగూరు జట్టు గెలిచి ఫైనల్ కు చేరుకుంది. అలాగే రేపు రెండవ సెమీఫైనల్ మ్యాచ్ యాడికి రాయలచెరువు మధ్య జరగనుందని, అనంతరం ఫైనల్ మ్యాచ్ ఉంటుందని, కావున క్రీడాకారులు క్రికెట్ ప్రేమికులు అందరూ కూడా ఈ ఫైనల్ మ్యాచ్ కి విచ్చేసి క్రీడలను ప్రోత్సహించాలని తెలిపారు

## నంతపురం లో కూటమి ప్రభుత్వం లో ఆటో డ్రైవర్స్కువాహన మిత్ర.కామ్మూరు నాగరాజు



అనంతపురం, అక్టోబర్ 4 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కేంద్రములో "ఆటో డ్రైవర్ల సేవలో " పథకం ప్రారంభం సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి ప్రసాద్ గారి ఆధ్వర్యములో టీడీపీ నాయకులు, మునిసిపల్ మరియు రవాణా శాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు తో కలిసి టీడీపీ అర్బన్ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జరిగిన భారీ ప్రదర్శన లో పాల్గొని అనంతరం జరిగిన "ఆటో డ్రైవర్ల సేవలో " పథకం ప్రారంభ సభలో పాల్గొన్న టీడీపీ నాయకులు, కమ్మూరు నాగరాజు..

## ఆటోమిత్ర లకు అండగా చంద్రన్న సకారం, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, అక్టోబర్ 4 (అనంత ప్రభ)

అనంతపురంలో మొన్న జరిగిన సూపర్ సిక్స్ -సూపర్ హిట్ బహిరంగ సభలో ఆటో మిత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ అక్టోబర్ 4న ఆటో మిత్రులకు భరోసా కల్పించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్సు, తో బెంబేలు చెందుతున్న ఆటో డ్రైవర్లు కోసం ప్రవేశ పెట్టిన ఆటోమిత్ర పథకం క్రింద ఒక్కొక్క ఆటో డ్రైవర్ కు 15000వేల రూపాయలు పథకం శనివారం లాంచానంగా ప్రారంభించిన, ఆటో డ్రైవర్లు ఖాతాలోకి అమౌంట్ జమ చేయడం తో అనంతపురం రూరల్ పరిధిలో ఐరన్ మార్ట్ నుండి రాప్తాడు ఎమ్ ఎల్ ఏ సునీతమ్మ ఆధ్వర్యంలో ఆయా మండల కన్వీనర్ లు టి డి పి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఆటో డ్రైవర్లు ఆటో ల్లో ర్యాలీ నిర్వహిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండలకన్వీనర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్యాన్విత పుట్టినరోజు వేడుక





కూడేరు, అక్టోబర్ 4 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామంలో కురుబ సొంటేల వాణి, ఎస్.ఎర్రి స్వామి ల ఏకైక కుమార్తె శ్యాన్విత 9 వ పుట్టినరోజు వేడుకను జయపురం లోని తన స్వగృహం నందు శనివారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్యాన్విత తొమ్మిదవ పుట్టినరోజు సందర్భంగా బంధువులు, మరియు శ్రేయోభిలాషులు కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. శ్యాన్విత ఇలాంటి పుట్టిన రోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని బంధువులు శ్రేయోభిలాషులు ఆకాంక్షించారు. శ్యాన్విత 9వ పుట్టినరోజు కు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం లో - మెట్టు గోవింద రెడ్డి



రాయదుర్గం, అక్టోబర్ 4 (అనంత ప్రభ)

శనివారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం రాయదుర్గం 25వ వార్డు మరియు 26వ వార్డు లో నిర్వహించారు గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించిన మెట్టు గోవిందరెడ్డి మరియు వైసిపి టౌన్ కుటుంబ సభ్యులు వార్డులో ప్రజలు కూటమి ప్రభుత్వ మోసాలపై మండిపడ్డారు, అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఉన్నప్పుడు మాకు ఇంటికి వాలంటీర్లు వచ్చి అన్ని రకాలుగా పనిచేసేవారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అడిగే నాథుడు లేడని ప్రజలు పిలుపునిచ్చారు. నిరుద్యోగులకు ఇస్తానన్న ₹3,000 ఎక్కడ. అంటూ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా హామీలు నెరవేర్చడంలో ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని తెలియజేశారు

ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ ,కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు , కమిటీ సభ్యులు, అనుబంధ విభగాల అధ్యక్షులు,అభిమానులు, కార్యకర్తలు, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## 'శ్రీ ఆదిశంకరులు' పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంత



అనంతపురం, అక్టోబర్ 4 (అనంత ప్రభ)

భారతీయాత్మకు తేజోవంతమైన కాంతులు అందించిన జ్ఞానభాస్కరుడు శ్రీ ఆదిశంకరులు జీవిత చరిత్రపై 'శ్రీ ఆదిశంకరులు' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత, విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ పి.రమేష్ నారాయణను కొనియాడారు. మహనీయుల చరిత్రను ఆధునిక సమాజానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. డాక్టర్ రమేష్ నారాయణ అనేక సాహిత్య రచనలు, జీవిత చరిత్రలు, ఆంగ్ల రచనలతో పాటు అనేక ఆంగ్లానువాదాలు చేశారని పేర్కొన్నారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు. భవిష్యత్‌లోనూ మరిన్ని రచనలు చేసి ఆధ్యాత్మిక సాహితీసృజనను నేటి తరానికి అందించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా "మహనీయ దైవప్రవక్త మహమ్మద్ (స)" పేరుతో ఇటీవల తాను రచించిన పుస్తకాన్ని కూడా అనంత వెంకటరామిరెడ్డికి రచయిత డాక్టర్ పి.రమేష్ నారాయణ అందించారు.

## అచ్చం భాషా సినిమాలో రజనీకాంత్ లాగా తనదైన స్టైల్ లో జెసి ప్రభాకర్ రెడ్డి...



తాడిపత్రి, అక్టోబర్ 4 (అనంత ప్రభ)

తాడిపత్రి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆటో డ్రైవర్ అవతారం ఎత్తారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 15000 రూపాయలు విడుదల చేయడంతో అచ్చం భాషా సినిమాలో రజినీకాంత్ లాగా, నేను ఆటో వాడిని ఆటో వాడిని అంటూ, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆటో డ్రైవర్ అవతారంలో ఆటోను డ్రైవింగ్ చేస్తూ ఆటో డ్రైవర్లు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా అతిథిగా జేసీ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఏది చేసిన అది సంచలనమే అవుతుంది.

## ఆటోలో ప్రయాణించిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.





పుట్టపర్తి, అక్టోబర్ 4 (అనంత ప్రభ)

ఆటో కార్మికులు ఎంతో శ్రమ జీవులనీ,వారి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆటో కార్మికుల సేవలో కూటమి ప్రభుత్వం లో భాగంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో శనివారం ఆటో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పుట్టపర్తి సాయి ఆరామం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికుల సేవలో బాగంగా కూటమి ప్రభుత్వం ఈరోజు ఆటో డ్రైవర్లకు రూ.15వేలు దసరా కానుకగా డబ్బులు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 2,90,669 మంది ఆటో డ్రైవర్ల కు రూ.436.35 నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో 1122 మంది ఆటో డ్రైవర్లకు రూ.1,కోటి 68లక్షల 30 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని ఆటో కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అయా ప్రాంతాల్లో ఎలాంటి మంచి సమాచారం కోసమైన ఆటో డ్రైవర్లు ఒక మంచి గైడ్ ఉపయోగపడతారని పేర్కొన్నారు.ప్రయాణికులకు ఆటో కార్మికులకు మెరుగైన సేవలు అందించి ఉత్తమ ఆటో డ్రైవర్లగా పేరుతెచ్చుకోవాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సహాయంతో డ్రైవర్ తో పాటు ఆటో కు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించుకోవాలని సూచించారు. డ్రైవర్ కు లైసెన్సు ఆటోకు ఇన్సూరెన్స్ సౌకర్యం ఉంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అందుకు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చే 15000 రూపాయలు సామాజిక భద్రత కోసం ఇస్తోందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇంట్లో ఉన్న పిల్లలు చదువుకునేందుకు ప్రతి విద్యార్థికి ప్రత్యేక రూపాయలు తల్లికి వందనం ద్వారా అందజేస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా 20,000 పెట్టుబడి సాయం అందజేస్తుందని ఇప్పటికే తొలి విడతగా 7000 రూపాయలు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. ఆటో కార్మికులు నిత్య శ్రమజీవు లని కొనియాడారు. సత్య సాయి పుట్టపర్తి జిల్లా అభివృద్ధి కోసం ఆటో కార్మికులతో పాటు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 90 శాతం నెరవేర్చినట్లు తెలిపారు. ఆటో కార్మికుల సేవలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సత్యసాయి జిల్లా లో ఉన్న ఆటో కార్మికుల కోసం 8 కోట్ల 50 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు. పేదలకు ఐదు రూపాయలకే ఎంతో రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అన్నా క్యాంటీన్ ద్వారా అందజేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని వీటివల్ల రాష్ట్రంలో ఏడు కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ప్రయాణం చేశారని ఇందుకు సుమారు పదివేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని దీనిద్వారా జీవిత బీమా సౌకర్యం పొందవచ్చని సూచించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో డ్రైవింగ్ లైసెన్సు లేని ఆటో డ్రైవర్లకు తన సొంత నిధులతో లైసెన్స్ ఫీజు చెల్లిస్తానని అందుకు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా కోరారు. నియోజకవర్గ జన సేన ఇంచార్జ్ , ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ,ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం సామాజిక భద్రత కింద 15 వేల రూపాయలు మంజూరు చేసిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని వీటిని ప్రతి ఒక్కరు పొందాలని సూచించారు.

ఆటో ర్యాలీలో కూటమి ప్రజా ప్రతినిధులు కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్,బిజెపి నాయకులు కూటమి పార్టీల నాయకులు బోయ రామాంజనేయులు, గంగాధర్ నాయుడు, విజయ్ కుమార్,సామకోటి ఆదినారాయణ,శ్రీరామ్ రెడ్డి, మల్లి రెడ్డి,వలిపి శ్రీనివాసులు, రామకృష్ణ, మైలే శివశంకర్, జయ చంద్ర,గోపాల్ రెడ్డి,సాలెక్క గారి శ్రీనివాసులు ,కూటమి పార్టీల మహిళా నేతలు ఆటో డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంతకు ముందు

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు పత్తి చంద్రశేఖర్,పూల శివప్రసాద్, కూటమి పార్టీల కన్వీనర్లు , కార్యకర్తలు, ఆటో డ్రైవర్ల తో కలిసి శనివారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సత్యమ్మ దేవాలయం నుంచి భారీగా ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ ఆటో ర్యాలీ కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి,చిత్రావతి రోడ్డు,డీఎస్పీ ఆఫీస్ ,గణేష్ సర్కిల్ వరకు సాగింది. అక్కడి నుంచి సాయి ఆరామం లో ఆటో డ్రైవర్ల తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఐడిసి రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్,ఆర్డీఓ సువర్ణ,సత్యసాయి జిల్లా ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కరుణసాగర్ రెడ్డి,కూటమి పార్టీల కన్వీనర్లు బోయ రామాంజనేయులు, విజయ్ కుమార్,జయ చంద్ర,వలిపి శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి,రామకృష్ణ ,మల్లి రెడ్డి , పుట్టపర్తి మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి ,గంగాధర్ నాయుడు, బెస్త చలపతి , ఓబులేసు ,మహమ్మద్ రఫీ ,సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, అంబులెన్స్ రమేష్ , గంగాధర్ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ఆటోమిత్ర లకు అండగా చంద్రన్న సకారం, ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, అక్టోబర్ 4 (అనంత ప్రభ)

అనంతపురంలో మొన్న జరిగిన సూపర్ సిక్స్ -సూపర్ హిట్ బహిరంగ సభలో ఆటో మిత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ అక్టోబర్ 4న ఆటో మిత్రులకు భరోసా కల్పించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన మహిళలకు ఫ్రీ బస్సు, తో బెంబేలు చెందుతున్న ఆటో డ్రైవర్లు కోసం ప్రవేశ పెట్టిన ఆటోమిత్ర పథకం క్రింద ఒక్కొక్క ఆటో డ్రైవర్ కు 15000వేల రూపాయలు పథకం శనివారం లాంచానంగా ప్రారంభించిన, ఆటో డ్రైవర్లు ఖాతాలోకి అమౌంట్ జమ చేయడం తో అనంతపురం రూరల్ పరిధిలో ఐరన్ మార్ట్ నుండి రాప్తాడు ఎమ్ ఎల్ ఏ సునీతమ్మ ఆధ్వర్యంలో ఆయా మండల కన్వీనర్ లు టి డి పి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఆటో డ్రైవర్లు ఆటో ల్లో ర్యాలీ నిర్వహిస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండలకన్వీనర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు




## ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వ చేయూత





రాయదుర్గం, అక్టోబర్ 4 (అనంత ప్రభ)


చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని తేరుబజార్ వద్ద శనివారం ఆయన ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల కోసం ప్రకటించిన "ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని" ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బళ్లారి రోడ్ లోనీ ఎన్టీఆర్ విగ్రహం నుండి తేరు బజారు వరకు నిర్వహించిన ఆటోల ర్యాలీలో పాల్గొన్నారు. తేరుబజారు వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఒక్కో హామీని నెరవేరుస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ఆటో కార్మికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. శ్రమజీవులకు నిర్దేశించిన ఇలాంటి మహోత్తర కార్యక్రమాన్ని రాయదుర్గంలో తాను ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. వైయస్ జగన్ ఆధ్వర్యంలో నాటి వైకాపా ప్రభుత్వం కేవలం 2.65 లక్షల మందికి ఏడాదికి రూ.265 కోట్లు పంపిణీ చేయగా... కూటమి ప్రభుత్వం సుమారు మూడు లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్ల రూపాయలు సాయం అందించడం గొప్ప విశేషమన్నారు. కష్టాన్ని నమ్ముకొని జీవిస్తున్న పేదల కుటుంబాల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారన్నారు. ఆటో కార్మికుల విషయంలో వీలైనంత ఎక్కువ మందికి సహాయపడే విధంగా మానవతా దృక్పథంతో ఆలోచించి నిర్ణయం తీసుకున్నారన్నారు. అభివృద్ధిని పట్టాలెక్కించడంతోపాటు సంక్షేమానికి ఎన్డీఏ ఆధ్వర్యంలోనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయన్నారు. అత్యధిక సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోందన్నారు. పల్లె పండుగ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ కాంక్రీట్ రహదారులు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, శ్రీ శక్తి పథకం వాటి ద్వారా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన అనుభవం, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి లోకేష్ బాబు నవతరం ఆలోచనల సంకలనంగా రాష్ట్టలో సంక్షేమ పాలన నడుస్తోందన్నారు. పేదరికంలేని నవ సమాజాన్ని నిర్మించాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేలా శ్రామికులు తమ దీవెనలు, ఆశీస్సులు ఎల్లవేళలా ఈ ప్రభుత్వానికి అందించాలని కాలవ విన్నవించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు మోహన్ రెడ్డి, లాలేప్ప, కురుబ హనుమంతు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ హనుమంత రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం,మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ ట%శీ%కశాల హనుమంతు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న క్రిష్ణ, గుమ్మఘట్ట మండల ఐ టిడిపి అధ్యక్షులు రవిచంద్ర, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లీ రాజు తదితరులు పాల్గొన్నారు

AP 4PG 5 10 2025 SUNDAY qxp_Layout 1 04-10-2025 09:43 PM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ట్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com